(19వ కమ్యూనిష్టుపార్టీ కాంగ్రెసు ఆమోదించిన)

సోవియట్ యూనియన్
కమ్యూనిష్టు పార్టీ నిర్మాణ సూత్రాలు

★

: అనువాదం :

"ధనకుధరం"

నవయుగ పబ్లిషింగ్ హౌస్,

గుంటూరు - అరండల్ పేట (P. O.)

B

ప్రథమ ముద్రణ
సెప్టెంబరు '53

★

ఆరణాలు

★

వేదాన్తా ముద్రాక్షరశాల,
బ్రాడీపేట - గుంటూరు-2

కమ్యూనిష్టుపార్టీ

పార్టీసభ్యులు - వాళ్ళవిధులు, హక్కులు.

1. సమానాశయాలుగల ఉత్సాహవంతులైన (మిలిటెంటు) కమ్యూనిష్టులు ఐచ్ఛికంగా చేరిన సంస్థ సోవియట్ యూనియన్ కమ్యూనిష్టుపార్టి. ఇందులో కార్మికులూ, కర్షకులూ, శ్రామిక వర్గ మేధావులూ ఉన్నారు.

కార్మిక, కర్షక సమూహంతో అత్యంత సన్నిహిత తత్వాన్ని ఏర్పర్చుకొన్న సోవియట్ యూనియన్ కమ్యూనిష్టు పార్టి, 1917 వ సంవత్సరం అక్టోబరులో జరిగిన సోషలిష్టు మహావిప్లవ ప్రతిఫలముగా ఈ క్రింది వాటిని సాధించ కలిగింది.

1. పెట్టుబడిదారుల, భూస్వాములశక్తిని కూలద్రోసింది.
2. శ్రామికవర్గ నియంతృత్వాన్ని స్థాపించింది.
3. పెట్టుబడిదారి విధానానికి స్వస్తిచెప్పింది.
4. మానవుణ్ణి మానవుడు దోచుకొనే పద్ధతిని తొలగించింది
5. సోషలిష్టు సమాజ నిర్మాణానికి గట్టి పునాదులు వేసింది.

ఈనాడు సోవియట్ కమ్యూనిష్టుపార్టీ ప్రధానలక్ష్యాలు:-

సోషలిజంలోనుంచి క్రమక్రమంగా కమ్యూనిజంలోకి పరిణామంచెంది, కమ్యూనిష్టు సమాజాన్ని సృష్టించాలి.

సమాజ సాంస్కృతిక, జీవన ప్రమాణాల్ని అవిచ్ఛిన్నంగా అభివృద్ధిచేయాలి.

అంతర్జాతీయ దృక్పథం కలిగి, అన్ని దేశాల శ్రామిక వర్గంతో సౌహార్ద సంబంధాలు కలిగి ఉండేటట్లుగా సమాజం లోని వ్యక్తుల్ని విజ్ఞాన వంతులుగా చేయాలి.

సోవియట్ మాతృభూమిని శత్రువులదాడినుంచి సంరక్షించుకొనేటట్లుగా పటిష్టంచేయాలి.

2. ఇతరుల శ్రమశక్తిని దోచుకోకుండా, పార్టీ కార్యక్రమాన్ని, నిబంధనల్ని, అంగీకరించి, వాటిని ఆచరణలోకి తీసుకురావడానికి సహాయంచేస్తూ, పార్టీనిర్ణయించిన ఏదోఒక సంస్థలో పనిచేస్తూ, పార్టీ నిర్ణయాలన్నింటినీ నెరవేరుస్తూ, పరిశ్రమించే ప్రతి పౌరుడూ కమ్యూనిష్టుపార్టీ సభ్యుడుగా చేరవచ్చు.

పార్టీ సభ్యులంతా, పార్టీ నిర్ణయించిన సభ్యత్వ రుసుం బాకీ లేకుండా చెల్లించాలి.

3. పార్టీ సభ్యుని విధులు:—

(a) పార్టీ శక్తిసామర్థ్యాన్ని ఇనుమడింప చేయడానికి, పార్టీ ఐక్యతను కాపాడడం సభ్యుని ప్రధానబాధ్యత.

(b) పార్టీ నిర్ణయాల్ని ఆచరణలో పెట్టడానికి కార్యశూరుడై ఉండాలి. కేవలం పార్టీ నిర్ణయాల్ని అంగీకరించినంత మాత్రంతోనే సభ్యుని పని తీరిపోదు. ఆ నిర్ణయాల్ని కార్యరూపంలో పెట్టడానికి ఉత్సాహంతో కృషిచేయాల్సిన భారం

అతడిమీద ఉంటుంది. పార్టీ నిర్ణయాలపైన నామ మాత్రమైన అభిమానం కలిగి, అంటే అంటనిభావంతో కమ్యూనిష్టులుంటే దానివల్ల పార్టీ శక్తిసామర్థ్యాలు సన్నగిల్లి పోతాయ్. కాబట్టి అటువంటి వ్యక్తులు పార్టీ సభ్యుల హోదాలో ఉండటానికి అనర్హులౌతారు.

(c) కృషిలో మార్గదర్శికావాలి. తన పనిలో ఆధిక్యత సంపాదించాలి. తనుచేసే పనిలోగాని, వృత్తిలోగాని నైపుణ్యాన్ని నిరంతరం అభివృద్ధి చేసుకోవాలి. సోషలిష్టు సమష్టి ఆస్తిపాస్తులు, సోవియట్ విధానానికి సడలించరాని పునాదులుగా, పవిత్రాలుగా తలచి, వాటిని సంరక్షించడానికి శ్రద్ధ కలిగి ఉండాలి.

(d) నిరంతరం ప్రజలతో సన్నిహిత సంబంధాల్ని సుదృఢం చేసుకోవాలి. శ్రామికుల కోరికల్నీ, అవసరాల్నీ తక్షణం తీర్చడానికి సంసిద్ధులుగా ఉండాలి. పార్టీకి సంబంధించని ప్రజలకు పార్టీ సిద్ధాంతాన్ని, నిర్ణయాల్ని తెలియచెప్పాలి. ప్రజలతో విడదీయరాని పటిష్టమైన బాంధవ్యం కలిగి ఉండటంలోనే, మన పార్టీ బలం, అజేయత్వం ఉన్నదన్న విషయాన్ని ఎప్పుడూ సంస్మరించుకొంటూ ఉండాలి.

(e) తన రాజకీయ పరిజ్ఞాన స్థాయిని పెంపొందించుకోవాలి. మార్క్సిస్టు, లెనినిష్టు సిద్ధాంతాల విజ్ఞానాన్ని విస్తృతం చేసుకోవాలి.

(f) పార్టీ సభ్యులందరికీ సమానంగా అనువర్తించే పార్టీ, ప్రభుత్వ క్రమ శిక్షణను పాటించాలి. నాయకుల కొంకరకమైన

క్రమశిక్షణ, తక్కిన సభ్యులకు మరోరకమైన క్రమశిక్షణ అంటూ, పార్టీలో రెండురకాలైన క్రమశిక్షణలు ఉండవు. గతంలో చేసిన సేవల్లోగాని, ప్రస్తుతం ఆక్రమించుకొన్న హోదాల్లోగాని ఏమాత్రం నిమిత్తం లేకుండా, కమ్యూనిస్టులందరికీ పార్టీ ఒకే క్రమశిక్షణ, ఒకేన్యాయసూత్రం అనువర్తింప చేస్తుంది. పార్టీయొక్క, ప్రభుత్వంయొక్క క్రమశిక్షణను ఉల్లఘించడం పార్టీకి ప్రమాదకరం కాబట్టి, అట్టిచర్య మహాపరాధంగా పరిగణించ బడుతుంది. అటువంటి వ్యక్తులు పార్టీసభ్యుల హోదాలో ఉండటానికి అనర్హులౌతారు.

(g) ఆత్మ విమర్శను అభివృద్ధిచేసుకోవాలి. క్రింది నుంచి వచ్చే విమర్శల్ని ఆహ్వానించాలి. కృషిలో మందకొడితనాన్ని స్పష్టంచేసి దాన్ని పోగొట్టటానికి ప్రయత్నించాలి. అంతా సక్రమంగానే ఉన్నదనే అలక్ష్యభావాన్ని నిర్మూలించాలి. కృషి విజయఫలితాలల్లోవచ్చే ఆనందోత్సాహాల్లో మితిమీరి ప్రవర్తించకూడదు. విమర్శను అణగిత్రొక్కివేయడం ఘోరాపరాధం. విమర్శనుఅణగి త్రొక్కివేసి, ఆడంబరానికి ఆస్కారమిచ్చిముఖస్తుతుల్లో కాలక్షేపంచేసేవ్యక్తికి పార్టీలోస్థానంలేదు.

(h) వ్యక్తి ఎవరైనాసరే అతనితో నిమిత్తంలేకుండా, అతని కృషిలో ఉన్నప్రమాదాల్ని కేంద్ర కమిటీతోసహా పార్టీ నాయక సంస్థలన్నింటికీ తెలియచేయాలి. నియమ విరుద్ధమైన, ప్రమాద భూయిష్టమైన పరిస్థితుల్ని దాచిఉంచే హక్కు ఏపార్టీ సభ్యుడికీలేదు. పార్టీ, ప్రభుత్వక్షేమాలకు ప్రమాదం కలిగించే నింద్యమైన చర్యలకు పార్టీసభ్యుడెవ్వడూ కళ్ళుమూసుకొని

ఉండకూడదు. ఈ విధిని నిర్వహించే వ్యక్తికి ఆటంకం కలిగించే వ్యక్తి, పార్టీ అభీష్టాన్ని ఉల్లంఘించిన దోషిగా పరిగణింపబడి కఠినంగా శిక్షింప బడాలి.

(*i*) నిజాన్ని కప్పిపుచ్చడంగాని, మార్చివేయడంగాని చేయకుండా పార్టీకి విశ్వాసపాత్రుడై, నిష్కపటుడై ఉండాలి. ఏ కమ్యూనిస్టైనా అవిశ్వాస పాత్రుడుగా ఉండడంగాని, పార్టీని మభ్యపెట్టి మోసంచేయడంగానిచేస్తే, అతడు పార్టీ సభ్యుడి హోదాలో ఉండటానికి అనర్హుడౌతాడు.

(*j*) పార్టీ, ప్రభుత్వరహస్యాల్ని కాపాడాలి. రాజకీయ అప్రమత్తతకలిగి ఉండాలి. అన్ని భాగాల్లో, అన్ని పరిస్థితుల్లో కమ్యూనిస్టులు చాలా అప్రమత్తతతో మెలగాలి అన్న విషయాన్ని ఎల్లప్పుడూ జ్ఞాపకం చేసుకోవడం చాలా అవసరం. పార్టీ, ప్రభుత్వ రహస్యాల్ని వెల్లడించడం పార్టీకి మహాపరాధం చేయడంకాబట్టి, అటువంటి వ్యక్తికి పార్టీలో స్థానంలేదు.

(*k*) పార్టీచేత ఒకవ్యక్తి ఏ అధికారంలో నియోగింపబడ్డా, అతడు పార్టీ ఆజ్ఞలప్రకారం, వ్యక్తుల రాజకీయ, ఉద్యోగ అర్హతల్ని గమనించి, వాటిప్రాతిపదికపై వాళ్ళను ఎన్నుకోవాలి. పార్టీ ఆజ్ఞను ఉల్లంఘించడం, తన స్నేహితుడనో, తనకు విధేయుడనో, తన ఊరివాడనో, తన కాత్మీయుడనో పక్షపాతంచేత వ్యక్తుల్ని ఎన్నుకోవడం చేసిన వ్యక్తికి పార్టీలో స్థానంలేదు.

4. పార్టీ సభ్యుని హక్కులు:—

(a) పార్టీ సభల్లోగాని, పార్టీ సిద్ధాంతాలకు సంబంధించిన సమస్యలు చర్చించే పార్టీ పత్రికల్లోగాని, పార్టీ సభ్యుడు స్వేచ్ఛగా, నిర్మొగమాటంగా పాల్గొనవచ్చు.

(b) పార్టీ సమావేశాల్లో ఏ పార్టీ సభ్యుణ్ణైనా విమర్శించవచ్చు.

(c) పార్టీ సంస్థలకు ఇతర్లను ఎన్నుకోవచ్చు. తాను ఎన్నుకోబడవచ్చు.

(d) తన పనులూ, ప్రవర్తనకూ సంబంధించిన నిర్ణయాలు తీసుకొనేటప్పుడు, తానుకూడా స్వయంగా హాజరు కావాలని పట్టు పట్టవచ్చు.

(e) సోవియట్ యూనియన్ కేంద్ర కమిటీతోసహా అన్ని సంస్థలకూ ఏవైనా ప్రశ్నలుగాని, ప్రకటనలుగాని పంపవచ్చు.

5. కేవలం వ్యక్తిగతంగానే పార్టీ సభ్యులుగా చేర్చుకోబడతారు. నిర్ణీతార్హతకాలం (ప్రొబేషనరీ పీరియడ్) గల అభ్యర్థి సభ్యులల్లోనుంచే (కాండిడేట్ మెంబర్సు) క్రొత్త సభ్యులు చేర్చుకోబడతారు. కమ్యూనిజమే ధ్యేయంగాగల్గి రాజకీయ చైతన్యంగల ఉత్సాహవంతులైన కార్మికులకూ, కర్షకులకూ, మేధావులకూ పార్టీ సభ్యులుగాచేరే అవకాశంఉంది. 18 సంవత్సరాల వయస్సుగల వాళ్ళందరూ పార్టీలో చేరవచ్చు.

అభ్యర్థి సభ్యుల్ని పార్టీ సంపూర్ణసభ్యులుగా చేర్చుకొనే విధానం ఈ క్రింది విధంగా ఉంటుంది.

(a) ఒక్కసంవత్సరానికి తక్కువగాకుండా తమతోపాటు పనిచేసి, మూడు సంవత్సరాల పార్టీ అనుభవం కలిగిన ముగ్గురు పార్టీ సభ్యుల సిఫార్సు పత్రాల్ని, పార్టీ సభ్యత్వాన్నికోరే అభ్యర్థులు దాఖలు చేసుకోవాలి.

Note:- 1 లెనిన్ యువక కమ్యూనిస్టు సంస్థకు సంబంధించిన సభ్యులు, పార్టీ సభ్యత్వంకోసం దరఖాస్తు పెట్టుకొనే విషయంలో, జిల్లాలెనిన్ యువక కమ్యూనిస్టు సంస్థయొక్క సిఫార్సు, ఒక్క పార్టీ సభ్యుని సిఫార్సుతో సమానమైందిగా భావించ బడుతుంది.

2. (a) సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులుగాని, పర్యాయ సభ్యులుగాని, (ఆల్టర్ నేట్ మెంబర్సు) సిపార్సులు చేయకూడదు.

(b) పార్టీ సభ్యత్వానికి సంబంధించిన దరఖాస్తుల్ని ప్రాథమిక సంస్థ సర్వసభ్య సమావేశంలో చర్చించి నిర్ణయిస్తుంది. జిల్లా పార్టీ కమిటీగాని, జిల్లావిభాగాలులేని పట్టణ పార్టీ కమిటీగాని అనుమతించిన తర్వాతనే ప్రాథమిక పార్టీ సంస్థయొక్క నిర్ణయం అమలులోకి వస్తుంది.

పార్టీ సభ్యత్వానికి సంబంధించిన దరఖాస్తుల్ని చర్చించేటప్పుడు సిఫార్సులు చేసిన వ్యక్తులు విధిగా హాజరు కావలసిన అవసరం లేదు.

(c) ఇరవై సంవత్సరాలుగాని అంతకులోపుగాని వయస్సు కల్గిన వ్యక్తులు, యువక కమ్యూనిస్టు సంస్థద్వారా మాత్రమే పార్టీ సభ్యులుగా చేరవచ్చు.

(*d*) ఇంతకుముందు ఇతర పార్టీల్లో సభ్యులుగా వున్నవాళ్ళు పార్టీ సభ్యులుగా చేరాలంటే ఐదుగురు పార్టీ సభ్యుల సిఫార్సు కలిగి ఉండాలి. ఆ ఐదుగురు పార్టీ సభ్యుల్లోను, పది సంవత్సరాల పార్టీ అనుభవం కలిగిన వాళ్ళుముగ్గురు, విప్లవానికి పూర్వం పార్టీఅనుభవం కలిగినవాళ్ళు ఇద్దరూ అయిఉండాలి. క్రొత్తగా చేరేవాళ్ళు ప్రాథమిక పార్టీ సంస్థ ద్వారానే సభ్యులుగా చేర్చుకోబడతారు. వాళ్ళకు సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీయొక్క ధృవీకరణ తప్పకుండా వుండాలి.

6. దరఖాస్తు దారుల్ని పార్టీ సభ్యులుగా చేర్చుకోవచ్చునని సిఫార్సుచేసే వ్యక్తులు, వాళ్ళ సిఫార్సుల్లోని నిజాయితీకి వాళ్ళే బాధ్యులై ఉంటారు.

7. పూర్తి సభ్యుడిగా చేర్చుకోబడ్డ అభ్యర్థి సభ్యునియొక్క పార్టీ అనుభవం, ప్రాథమిక పార్టీసంస్థ సర్వసభ్య సమావేశంలో అతణ్ణి సంపూర్ణ సభ్యునిగా నిర్ణయించినరోజునుంచీ లెక్కలోకి వస్తుంది.

8. ఒకపార్టీ సంస్థలో సభ్యుడిగాఉన్న వ్యక్తి మరోపార్టీ సంస్థ ఉన్న ప్రదేశంలోకి మారిపోతే అతడిపేరు ఆ ప్రదేశంలో ఉన్న పార్టీ సంస్థయొక్క సభ్యుల పట్టికలో నమోదు చేయించుకోవాలి.

Note:- సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ నిర్ధారించిన నిబంధనల్ననుసరించి, ఒక సంస్థనుంచి మరో సంస్థకు సభ్యుల మార్పిడి జరుగుతుంది.

9. పార్టీ సభ్యుడుగాని, అభ్యర్థి సభ్యుడుగాని తగిన కారణం లేకుండా వరసగా మూడు నెలలవరకు సభ్యత్వ రుసుం చెల్లించకపోతే, తక్షణం అతని సభ్యత్వం రద్దు చేయబడుతుంది.

10. ఒక కమ్యూనిష్టును పార్టీనుంచి బహిష్కరించే సమస్య, అతనికి సంబంధించిన ప్రాథమిక పార్టీ సంస్థ సర్వసభ్య సమావేశంలో పరిష్కృతంకావాలి. ఆ నిర్ణయాన్ని జిల్లా కమిటీగాని, పట్టణ కమిటీగాని ధృవీకరించాలి. ఒక సభ్యుణ్ణి పార్టీనుంచి బహిష్కరించడానికి జిల్లా కమిటీగాని, పట్టణ కమిటీగాని చేసిన నిర్ణయం, రాష్ట్ర కమిటీయొక్కగాని, లేక ప్రాంతీయ కమిటీయొక్కగాని, లేక యూనియన్ రిపబ్లిక్కు కమ్యూనిష్టు పార్టీ కేంద్ర కమిటీయొక్కగాని, ధృవీకరణ ఉన్నప్పుడే అమలులోకి వస్తుంది.

ఒక పార్టీ సభ్యునియొక్క బహిష్కార నిర్ణయంపై రాష్ట్ర కమిటీయొక్కగాని, ప్రాంతీయ కమిటీయొక్కగాని, యూనియన్ రిపబ్లిక్ కమ్యూనిష్టుపార్టీ కేంద్ర కమిటీయొక్కగాని ధృవీకరణ లభించేంతవరకూ, అతడు తన సభ్యత్వ పత్రాన్ని తాను అట్టే పెట్టుకొంటాడు. పార్టీ ఆంతరంగిక సమావేశాలకు అతడు హాజరు కావచ్చు.

11. ఒక వ్యక్తి సోవియట్ యూనియన్ కమ్యూనిష్టుపార్టీ కేంద్రకమిటీ సభ్యుడైనా, లేక యూనియన్ రిపబ్లిక్కు కమ్యూనిష్టు పార్టీ కేంద్రకమిటీ సభ్యుడైనా లేక ప్రాంతీయ, రాష్ట్ర, ఏరియా (*Area*), జిల్లా, పట్టణ కమిటీల్లో దేనిలోనైనా సభ్యుడైనా,

అతణ్ణి పార్టీనుంచి బహిష్కరించడానికిగాని, లేక అభ్యర్థి సభ్యుడిగా తగ్గించడానికిగాని నిర్ణయంచేసే హక్కు ప్రాథమిక పార్టీ సంస్థకు లేదు.

యూనియన్ రిపబ్లిక్కు కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీకిగాని, రాష్ట్ర, ప్రాంతీయ, ఏరియా, జిల్లా, పట్టణ కమిటీల్లో ఏదో ఒకదానికిగాని, సంబంధించిన సభ్యుణ్ణి, ఆ కమిటీ నుంచిగాని, పార్టీనుంచిగాని బహిష్కరించడం, లేక అతనిపూర్ణ సభ్యత్వాన్ని అభ్యర్థి సభ్యత్వంలోకి తగ్గించడం, అతనికి సంబంధించిన కమిటీయొక్క సమగ్ర సమావేశంలో నిర్ణయింపబడాలి. అదైనా మూడింట రెండువంతుల ఓట్లతో దాని అవసరాన్ని గుర్తించినప్పుడే జరగాలి.

12. సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ సభ్యుణ్ణి, కేంద్ర కమిటీనుంచిగాని, పార్టీనుంచిగాని బహిష్కరించడం, లేక అతణ్ణి అభ్యర్థి సభ్యుడుగా తగ్గించడం పార్టీ కాంగ్రెసు నిర్ధారిస్తుంది. లేక పార్టీ కాంగ్రెసులు జరిగే మధ్య కాలాల్లో సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ విస్తృత సమావేశం ఆవిషయాన్ని నిర్ణయిస్తుంది. కేంద్ర కమిటీ విస్తృత సమావేశంలో మూడింట రెండు వంతుల సభ్యుల అంగీకారం కావాలి. కేంద్ర కమిటీ పర్యాయ సభ్యుల్ని ఎన్నుకొనేటప్పుడు, పార్టీ కాంగ్రెసు నిర్ణయించిన వరుస ప్రకారం, కేంద్ర కమిటీనుంచి బహిష్కరింపబడ్డ సభ్యుడి స్థావరాన్ని వెంటనే కేంద్ర కమిటీ పర్యాయ సభ్యుడు ఆక్రమించుకొంటాడు.

13. పార్టీ సభ్యుడు న్యాయస్థాన శాసనంద్వారా శిక్షింప దగ్గ నేరాన్ని చేస్తే, అతడు పార్టీనుంచే బహిష్కరింపబడతాడు. అతడి నేరం ప్రభుత్వ నిర్వాహణ శాఖకుగాని, న్యాయస్థానానికి గాని తెలియచేస్తారు.

14. ఒక సభ్యుణ్ణి పార్టీనుంచి బహిష్కరించే సమస్యను చర్చించేటప్పుడు సంపూర్ణమైన జాగ్రత్త, సుహృద్భావం ప్రదర్శించాలి. అతడిమీద మోపబడ్డ నేరాలకుగల ఆధారాల్ని సమగ్రంగా పరిశీలించాలి.

ఒక వ్యక్తి చిన్నచిన్న నేరాలు చేసినప్పుడు, అతనిచేత పార్టీ సారస్వతాన్ని చదివించడం, అతనిపై పార్టీ ప్రభావం పడేటట్లు చూడడం (మందలించడం, హెచ్చరిక చేయడం) వంటి పనులు చేయాల్సిందేగాని పార్టీ కఠినశిక్షగా విధించే బహిష్కారాన్ని మాత్రం చేయగూడదు.

అవసరం కలిగితే, పార్టీసంస్థలు, ఒక సంవత్సర కాలానికి ఎక్కువగాకాకుండా, పార్టీసభ్యుల్ని అభ్యర్థి సభ్యులుగా మార్చవచ్చు. ఇదికూడా పార్టీ శిక్షణా చర్యల్లో ఒక భాగమే.

ప్రాథమిక పార్టీసంస్థ, పార్టీసభ్యుణ్ణి అభ్యర్థి సభ్యుడిగా మార్చే నిర్ణయం చేయడానికి, జిల్లా కమిటీయొక్కగాని, పట్టణ కమిటీయొక్కగాని ధృవీకరణ కావాలి.

అభ్యర్థి సభ్యుడిగా నిర్ణయింపబడ్డ కాలపరిమితి చెల్లిపోయిన తర్వాత, అతణ్ణి మళ్ళీ సక్రమపద్ధతిద్వారా పూర్తి సభ్యుడిగా చేర్చుకోవాలి. అతడికి పార్టీలో పూర్వ స్థానమే లభిస్తుంది.

15. పార్టీ బహిష్కృతులు చేసే ఫిర్యాదుల్ని, సభ్యుల్ని పార్టీనుంచి బహిష్కరిస్తూ ప్రాథమిక సంస్థలు చేసే నిర్ణయాల్ని తమకు చేరిన తేదీలగాయతు ఇరవై రోజుల లోపల, అందుకు సంబంధించిన పార్టీ సంస్థలు పరీక్ష చేయాలి.

II
అభ్యర్థి సభ్యులు.

16. పార్టీలో చేరాలనికోరే వ్యక్తులందరూ, అభ్యర్థి సభ్యులుగా మొదట అర్హతా నిర్ణయకాలాన్ని అధిగమించాలి. పార్టీ కార్యక్రమంతో, నిబంధనావళితో, ఎత్తుగడలతో వాళ్ళు పరిచయం చేసుకోవడానికి, వాళ్ళ వ్యక్తిగత గుణగణాల్ని పార్టీ సంస్థలు పరీక్షించడానికి, ఈ అర్హతానిర్ణయకాలం ఉద్దేశింపబడింది.

17. పార్టీసభ్యులుగా చేర్చుకొనే పద్ధతీ, అభ్యర్థి సభ్యులుగా చేర్చుకొనే పద్ధతీ (ఒక్కొక్కర్నే చేర్చుకోవడం, సిఫార్సుల్ని దాఖలు చేసుకోవడం, వాటిని సరిచూడడం, చేర్చుకుంటానికి ప్రాథమిక సంస్థలు చేసే నిర్ణయం, ఆ నిర్ణయంపై సమ్మతి తెలియచేసి బలపర్చడం) ఒకటే

18. అర్హతా నిర్ణయకాలం ఒక్క సంవత్సరం ఉండాలి.

అభ్యర్థులు పార్టీలో చేరడానికి తయారయేటట్లుగా సహాయపడడం పార్టీ సంస్థల విధి. అభ్యర్థి సభ్యుల అర్హతా నిర్ణయకాలం గడిచిన వెంటనే, పార్టీసంస్థ, పార్టీ సభ్యులుగా చేర్చుకొంటానికి వాళ్ళకు తగిన అర్హత కలదా? లేదా? అనే విషయాన్ని దాని సర్వసభ్య సమావేశంలో చర్చించాలి. ఒక వ్యక్తిని పార్టీ సభ్యుడిగా తీసుకోడానికి అనర్హుడని, ప్రాథమిక సంస్థ తగిన కారణాలు చూపించినప్పుడు, అభ్యర్థి ప్రాథమిక పార్టీ సంస్థ యెదుట తన అర్హతను రుజువు చేసుకోవాలి. అతడు తన అర్హతను రుజువు చేసుకోలేనప్పుడు, ఆ సంస్థ అతడి అర్హతా నిర్ణయకాలాన్ని ఒక సంవత్సరానికి మించకుండా పొడిగించవచ్చు. అభ్యర్థి సభ్యుడు తన అర్హతా నిర్ణయకాలంలో పార్టీలో చేరడానికి అవసరమైన వ్యక్తిగత లక్షణాల్ని కలిగి ఉండనట్లైతే, పార్టీ సంస్థ, అతణ్ణి అభ్యర్థి సభ్యుల పట్టికలోనుంచి తొలగించడానికి నిర్ణయం చేయవచ్చు. ఒక అభ్యర్థి సభ్యునియొక్క అర్హతా నిర్ణయకాలాన్ని పొడిగించడంగాని, లేక అతణ్ణి అభ్యర్థి సభ్యుల పట్టికలోనుంచే తొలగించివేయడంగాని, జిల్లా కమిటీయొక్కగాని, పట్టణ కమిటీయొక్కగాని అంగీకారంకూడా వచ్చినప్పుడే అమలులోకి వస్తుంది.

19. అభ్యర్థి సభ్యులు తమకు సంబంధించిన సంస్థ యొక్క సమావేశాలకు హాజరౌతారు. వాళ్ళకక్కడ చర్చల్లో పాల్గొనే హక్కుంటుందిగాని, ఓటుచేసే హక్కుండదు.

20. అభ్యర్థి సభ్యులు తాము చెల్లించాల్సిన సభ్యత్వరుసుం స్థానిక కమిటీకి చెల్లిస్తారు.

III
పార్టీనిర్మాణం
పార్టీ అంతరంగిక ప్రజాస్వామ్యం

21. కేంద్రీకృత ప్రజాస్వామ్యం పార్టీ నిర్మాణానికి మార్గదర్శకమైన సూత్రం. కేంద్రీకృత ప్రజాస్వామ్యంలో ద్యోతక మయ్యే లక్షణా లివ్వి.

(a) పైనుంచి క్రిందవరకూ ముఖ్యమైన పార్టీ సంఘా లన్నింటినీ ఎన్నుకోవడం;

(b) పార్టీ సంఘాలు, నియమితకాలాల్లో తమ నివేదికల్ని తమ తమ పార్టీసంస్థలకు సమర్పించడం.

(c) కచ్చితమైన పార్టీ క్రమశిక్షణ కలిగిఉండడం; అధిక సంఖ్యాకులకు అల్ప సంఖ్యాకులు కట్టుబడి ఉండడం.

(d) పై సంఘాల నిర్ణయాలకు క్రింది సంఘాలు పూర్తిగా కట్టుబడి ఉండడం.

22. పార్టీ, ప్రాంతీయ పారిశ్రామిక సూత్రంమీద నిర్మింపబడుతుంది. ఒక ప్రాంతమంతటా పనిచేసే పార్టీ సంస్థ, ఆ ప్రాంతంలో ఒక భాగంలో మాత్రమే పనిచేసే ప్రతి పార్టీ

సంస్థకన్నా ఉన్నతమైందిగా పరిగణింపబడుతుంది. ఒక పనిలో అన్ని శాఖల్లోను పనిచేసే సంస్థ, ఆశాఖలో ఒక భాగాన్ని మాత్రమే నిర్వహించే ప్రతి పార్టీసంస్థకన్నా ఉన్నతమైందిగా భావించబడుతుంది.

23. స్థానిక సమస్యలమీద పార్టీసంస్థలన్నింటికీ స్వయం నిర్ణయంచేసే అధికారం ఉంది. కానీ ఈ నిర్ణయాలు పార్టీ నిర్ణయాల్తో విభేదించరాదు.

24. సర్వసభ్య సమావేశం (ప్రాథమిక సంస్థల విషయంలో) సభ (జిల్లా, రాష్ట్రసంస్థల విషయాల్లో) కాంగ్రెస్సు (యూనియన్ రిపబ్లిక్కు కమ్యూనిష్టుపార్టీ, సోవియట్ యూనియన్ కమ్యూనిష్టుపార్టీ విషయాల్లో) ఉన్నత అధికారిక సంస్థలు.

25. సర్వసభ్య సమావేశంగాని, సభగాని, కాంగ్రెసుగాని బ్యూరోను లేక కమిటీని ఎన్నుకొంటుంది. ఎన్నుకోబడిన బ్యూరోగాని కమిటీగాని కార్యాచరణసంఘంగా ఉండి తనకు సంబంధించిన సంస్థయొక్క కార్యకలాపాల్ని జరిపిస్తుంటుంది.

26. పార్టీ సంఘాలకు ఎన్నుకొనేటప్పుడు అభ్యర్థుల పట్టిక ననుసరించి ఓటుచేసే పద్ధతి నిషేధింపబడింది. ప్రతి అభ్యర్థికి ప్రత్యేకంగా ఓటుచేయాలి. అభ్యర్థుల్ని సవాలుచేయడానికిగాని విమర్శించడానికిగాని ప్రతిపార్టీ సభ్యుడికి పూర్తి అవకాశంఉంది. అభ్యర్థుల ఎన్నిక రహస్య ఓటింగు పద్ధతిప్రకారం జరుగుతుంది.

27. పార్టీయొక్క, ప్రభుత్వంయొక్క ముఖ్య నిర్ణయాల్ని చర్చించడానికి పట్టణ కేంద్రాల్లోను, జిల్లా కాంగ్రెసుల్లోను

పట్టణ, జిల్లా పార్టీ సంస్థల కార్యసభ్యులు సభ లేర్పాటు చేయాలి. అట్లా ఏర్పాటుచేసిన సభలు, కేవలం సమావేశం కొరకో లేక నిర్ణయాల్ని నామకార్థంగా అంగీకరించడానికో కాకుండా, ఆ సభ్యుల ప్రజ్ఞాయుతమైన చర్చలకోసమే ఉపయోగపడాలి.

28. ఒక్కొక్క సంస్థలోగాని, పార్టీలోగాని, పార్టీ సిద్ధాంతానికి సంబంధించిన సమస్యల్ని స్వేచ్ఛగా, నిర్మొగమాటంగా చర్చించే నిరాటంకమైన హక్కు ప్రతిపార్టీ సభ్యునికిఉంది. ఆ హక్కు పార్టీ అంతరంగిక ప్రజాస్వామ్యాన్ననుసరించి సహజంగానే సిద్ధించింది. ఆత్మవిమర్శనభివృద్ధి చేసుకోవడం, పార్టీ క్రమశిక్షణను చైతన్యయుతంగా పెంపొందింప చేసుకోవడం, కేవలం పార్టీ అంతరంగిక ప్రజాస్వామ్యాధారంగా సాధ్యమౌతుంది.

కానీ, అధిక సంఖ్యాకులపైన అల్పసంఖ్యాకుల ఇష్టాన్ని రుద్దే ప్రయత్నాలకు దారితీసే పద్ధతులు, పార్టీ సమైక్యత విచ్ఛిన్నంచేసే చిన్నచిన్న గ్రూపులు ఏర్పాటుచేసుకొనే ప్రయత్నాలు, సామ్యవాద సిద్ధాంతబలాన్ని స్థిరత్వాన్ని కదలించివేయడానికి అవకాశమున్న విచ్ఛిన్నకర ప్రయత్నాలు, జరగకుండా ఉండేటట్లుగా, పార్టీ సిద్ధాంతాలకు, అందులో జాతికంతకూ సంబంధించిన సమస్యలమీద జరిగే పెద్దపెద్ద చర్చలు, చాలా పకడబందీగా కొనసాగించాలి.

దేశమంతా పెద్ద చర్చలు జరగాల్సనే విషయం, ఈ క్రింది పరిస్థితుల్లో మాత్రమే అవసరంగా భావించ బడుతుంది.

(a) ఒక్క రాష్ట్రంలోగాని, రిపబ్లిక్కుల మొత్తంమీదగాని కనీసం ఎక్కువ స్థానిక పార్టీ సంస్థలీ అవసరాన్ని గుర్తించినప్పుడు;

(b) పార్టీ సిద్ధాంతానికి సంబంధించిన ముఖ్య సమస్యల మీద సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీలో అధిక సంఖ్యాకులైన సభ్యుల్లో తగినంత దృఢమైన అంగీకారం లేకపోయినప్పుడు;

(c) కేంద్ర కమిటీలో కచ్చితమైన అభిప్రాయం కలిగిన అత్యధిక సంఖ్య ఉన్నప్పటికీ, పార్టీ చర్చలద్వారా తన సిద్ధాంతంలోని రుజుత్వాన్ని పరీక్షిద్దామనే అవసరాన్ని కేంద్ర కమిటీ భావించినప్పుడు;

ఈ షరతులు నెరవేరినప్పుడే, వ్యతిరేక పార్టీ గ్రూపులు, పార్టీ ఆంతరంగిక ప్రజాస్వామ్యంమీద దుమ్మెత్తిపోయకుండా సంరక్షించుకో గలుగుతాం. ఈ పరిస్థితులు మాత్రమే, పార్టీ ఆంతరంగిక ప్రజాసామ్యం లాభకరమైందని, పార్టీకి, శ్రామిక వర్గానికి హాని కలిగించక లాభం చేకూరుస్తుందనీ హామీ నిస్తాయ్.

IV

పార్టీ ఉన్నత సంస్థలు

29. సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీలో, పార్టీ కాంగ్రెసు అత్యున్నత సంస్థ సాధారణంగా కాంగ్రెసులు కనీసం

నాల్గు సంవత్సరాల కొకసారి సమావేశమౌతై. తానుస్వయంగా కావాలనుకొన్నప్పుడుగాని, అంతకుముందు జరిగిన పార్టీ కాంగ్రెసులో హాజరైన సభ్యుల్లో 3 వ వంతుకు తక్కువగాని సభ్యులువత్తిడి చేసినప్పుడుగాని, పార్టీ కేంద్రకమిటీ, అసాధారణ కాంగ్రెసుల్ని సమావేశపరుస్తుంది. కాంగ్రెసు జరగబోయే సమయానికి కనీసం ఆరు వారాల ముందుగానైనా పార్టీ కాంగ్రెసు సభను, దానిలో చర్చించబోయే విషయాల్ని, కేంద్రకమిటీ ప్రకటించాలి. అసాధారణ కాంగ్రెసుల్ని రెండు నెల్లలోగా సమావేశపరచాలి.

ఇంతకుముందు జరిగిన సాధారణ కాంగ్రెసు సమావేశంలో ప్రాతినిధ్యం వహించిన పార్టీ సభ్యులమొత్తంలో సగంమందికి తక్కువగాకుండా దీన్లోకూడా ప్రాతినిధ్యం వహించినప్పుడే కాంగ్రెసు క్రమబద్ధంగా ఏర్పాటైందని భావించబడుతుంది.

పార్టీ కాంగ్రెసులో ప్రాతినిధ్యానికి సంబంధించిన ప్రాతిపదిక కేంద్ర కమిటీ నిర్ధారిస్తుంది.

30. 29 వ నిబంధనలో స్పష్టంచేసిన కాలంలోగా కేంద్ర కమిటీ అసాధారణ కాంగ్రెసును సమావేశపరచలేకపోతే ఆ సమావేశం కావాలని వత్తిడిచేసిన సంస్థలకు, తామొక సమావేశకమిటీగా ఏర్పడే హక్కుంది. అసాధారణ కాంగ్రెసుకు సంబంధించిన విషయంలో పార్టీ కేంద్ర కమిటీకి ఏ ఏ అధికారాలున్నవో, అవన్నీ ఈ సమావేశ కమిటీకిగూడా సంక్రమిస్తయ్.

31. ఈ కాంగ్రెసు:—

(a) పార్టీ కేంద్ర కమిటీ, కేంద్ర ఆయ-వ్యయ పరిశీలనా సంస్థ, (సెంట్రల్ ఆడిటింగ్ కమిషన్) ఇంకా తదితరమైన కేంద్ర సంస్థల నివేదికల్ని విని వాటిపై చర్యతీసుకొంటుంది.

(b) పార్టీ కార్యక్రమాన్ని, నిబంధనావళినీ పునః పరిశీలన చేసి సవరిస్తుంది.

(c) ప్రస్తుత సిద్ధాంతానికి సంబంధించిన పెద్దసమస్యలమీద పార్టీయొక్క ఎత్తుగడలు నిర్దేశిస్తుంది.

(d) సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీని, కేంద్ర ఆయ-వ్యయ పరిశీలనా సంస్థను ఎన్నుకొంటుంది.

32. పార్టీ కేంద్ర కమిటీకి, కేంద్ర ఆయ-వ్యయ పరిశీలనా సంస్థకు ఎన్నుకొనే సభ్యుల సంఖ్యను కాంగ్రెసు నిర్ణయిస్తుంది. కేంద్ర కమిటీలో సభ్యులస్థానాలకు ఖాళీలు ఏర్పడితే, ఆ ఖాళీ స్థానాల్ని కాంగ్రెసుచే ఎన్నుకోబడిన పర్యాయ సభ్యులు భర్తీ చేస్తారు.

33. సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ ప్రతి ఆరునెలలకొకసారి కనీసం ఒక సంపూర్ణ సమావేశాన్ని ఏర్పాటుచేస్తుంది. కేంద్ర కమిటీ పర్యాయ సభ్యులు ఆ సంపూర్ణసమావేశాలకు హాజరౌతారు. వాళ్ళకు చర్చల్లో పాల్గొనే హక్కే గాని ఓటుచేసే హక్కు లేదు.

34. సంపూర్ణ సమావేశాల మధ్యకాలంలో కేంద్ర కమిటీ పనిని నిర్వహించటానికి సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ ఒక అధ్యక్షవర్గాన్ని (ప్రెసిడియమ్) ఎన్నుకొంటుంది. దానితోపాటే ఒక కార్య నిర్వాహకవర్గాన్ని (సెక్రెటేరియట్) కూడా ఏర్పాటు చేస్తుంది. ఈ కార్యనిర్వాహకవర్గం, ప్రధానంగా పార్టీ నిర్ణయాల్ని అమలుపరచి, సరైన వ్యక్తుల్ని ఎన్నుకొనేటట్లు చూడడం, తదితర నిర్మాణ వ్యవహారాల్ని, దైనందిన కార్యక్రమాల్ని నిర్వహించడం చేస్తుంది.

35. సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ, పార్టీ అజమాయిషీ సంస్థ (కంట్రోల్ ఆఫీసు) నొకటి ఏర్పాటు చేస్తుంది.

కేంద్ర కమిటీకి చెందిన ఈ పార్టీ అజమాయిషీ సంస్థ యొక్క బాధ్యతలివి.

(a) పార్టీ సభ్యులు, అభ్యర్థి సభ్యులు పార్టీ క్రమశిక్షణను ఎట్లా ఆచరిస్తున్నారో సరిచూస్తుంది. పార్టీ కార్యక్రమాన్ని, నిబంధనల్నిగాని, పార్టీ లేక ప్రభుత్వ క్రమశిక్షణనుగాని ఉల్లంఘించిన కమ్యూనిస్టులపైనా, పార్టీ నైతిక సిద్ధాంతాల్ని ఉల్లంఘించిన వాళ్ళపైన చర్యతీసుకొంటుంది. (పార్టీని మోసంచేసిన వాళ్ళపైనా, పార్టీకి అవిశ్వాస పాత్రులుగా, కపటంగా ఉన్న వాళ్ళపైనా, దుష్ప్రచారకులపైనా, నిరంకుశలపైనా, వ్యక్తిగత జీవితంలో నైతిక పతనం చెందినవాళ్ళపైనా, ఇంకా తదితరుల పైనా చర్యతీసుకొంటుంది.)

(b) కేంద్ర, ప్రాంతీయ, రాష్ట్ర పార్టీ కమిటీలు పార్టీ సభ్యుల్ని తొలిగిస్తూగాని ఇతరశిక్షణా చర్యల్ని తీసుకొంటూగాని చేసిన నిర్ణయాలపైన ఆయాపార్టీ సభ్యులు చేసుకొనే ఫిర్యాదుల్ని విచారిస్తుంది.

(c) స్థానిక సంఘాల్లో సంబంధం లేని ప్రతినిధుల్ని, ఈకమిటీ, రిపబ్లిక్కుల్లో, ఏరియాలో, రాష్ట్రంలో కలిగి ఉంటుంది.

36. కాంగ్రెస్సు సమావేశాలు జరిగే మధ్యకాలంలో, సోవియట్ యూనియన్ కమ్యూనిష్టుపార్టీ కేంద్రకమిటి, పార్టీ యొక్క మొత్తంపనిని నిర్వహిస్తుంది. అనేక పార్టీ సంస్థల్ని ఏర్పాటుచేసి నాటి కర్తవ్యాల్ని నిర్వహిస్తుంది. తనస్వాధీనంలో ఉన్న కేంద్ర పత్రికా ప్రచురణసంస్థల్లో సంపాదకుల్ని నియమిస్తుంది. పెద్ద స్థానిక సంస్థలు నిర్వహించే పార్టీసంస్థల్లో పత్రికా సంపాదకుల నియామకాల్ని ధృవీకరిస్తుంది. ప్రజలందరికీ సంబంధించిన పార్టీ కార్యక్రమాలు సంఘటితపరచి కొనసాగిస్తుంది. పార్టీయొక్క శక్తుల్ని, మనుష్యబలాన్ని వివిధ శాఖలకు పంచుతుంది. కేంద్ర ద్రవ్యనిధికి యాజమాన్యం వహిస్తుంది.

వీటిలోఉన్న పార్టీసభ్యులద్వారా, కేంద్ర సోవియట్ యొక్క, ప్రజా సంస్థలయొక్క కర్తవ్యాల్ని కేంద్రకమిటీ నిర్వహిస్తుంది.

37. పార్టీ కేంద్రకమిటీ, నాయకత్వాన్ని, రాజకీయ కృషినీ పటిష్టంచేయడానికి రాజకీయశాఖల్ని సృష్టిస్తుంది. జాతీయ ఆర్థిక

విధానంలోను, మొత్తం దేశం విషయంలోనూ, ప్రత్యేక ప్రాముఖ్యతనహించిన సామ్యవాద నిర్మాణ వ్యక్తిగత శాఖల్లో కేంద్ర కమిటీ పార్టీ నిర్వాహకుల్ని నియమించడంలోను పాత్రవహిస్తుంది. రాజకీయశాఖలు తమ పనుల్ని పూర్తి చేసుకొన్న విషయాన్ని అంచనావేస్తుంది. రాజకీయశాఖల్ని రద్దు చేస్తుంది. లేకవాటిని దేశీయ పారిశ్రామిక సిద్ధాంతంమీద సామాన్య పార్టీ సంస్థలుగా మార్పుచేస్తుంది.

కేంద్రకమిటీ స్థిరపరచిన (ఎండార్సు) ప్రత్యేక ఆదేశాల ద్వారా రాజకీయశాఖల కర్తవ్యంఅజమాయిషీచేయబడుతుంది.

38. సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటి తాను నిర్వహించిన పనిని నివేదికలద్వారా పార్టీ సంస్థలకు ఎప్పటికప్పుడు తెలియజేస్తుంది.

39. కేంద్ర ఆయ-వ్యయ పరిశీలనా సంస్థ చేసే పనులు.

(a) పార్టీ కేంద్రసంఘాలు (బాడీస్) తమవ్యవహారాల్ని సక్రమంగా, ఉపయుక్తంగా నిర్వహించినవో లేదో, కేంద్ర కమిటీ కార్యనిర్వాహకవర్గ వ్యవహారం ఒడుదుడుకులు లేకుండా సక్రమంగా సాగిపోతున్నదో లేదో విచారిస్తుంది.

(b) ఖజానా లెఖ్ఖల్ని, పార్టీ కేంద్రకమిటి నిర్వహించే శాఖల్ని తనిఖీ చేస్తుంది.

రాష్ట్ర, ప్రాంత, రిపబ్లిక్కుల పార్టీ సంస్థలు

40. రాష్ట్రీయ లేక ప్రాంతీయ పార్టీసభ, రాష్ట్ర, ప్రాంత పార్టీ సంస్థల్లో అత్యున్నతమైన పార్టీసంస్థ. యూనియన్ రిపబ్లిక్కు కమ్యూనిష్టుపార్టీ కాంగ్రెసు, రిపబ్లిక్కు పార్టీ సంస్థల్లో అత్యున్నతమైన పార్టీసంస్థ. పార్టీసభా, పార్టీ కాంగ్రెసు సమావేశాల మధ్యకాలంలో, ప్రాంతీయ, రాష్ట్రీయ కమిటీలు లేక యూనియన్ రిపబ్లిక్కు కమ్యూనిష్టుపార్టీ కేంద్ర కమిటీ, సోవియట్ యూనియన్ కమ్యూనిష్టు పార్టీయొక్క, దాని ప్రముఖ సంస్థలయొక్క నిర్ణయాలపట్ల, తమ కార్యాచరణల్ని తామే రూపొందించుకొంటై.

41. సామాన్య రాష్ట్రీయ, ప్రాంతీయ సభలు, యూనియన్ రిపబ్లిక్కుల కమ్యూనిష్టు పార్టీల కాంగ్రెసులు; ఆ ప్రత్యేక రాష్ట్ర, ప్రాంతీయ కమిటీలచేతగాని లేక యూనియన్ రిపబ్లిక్కు కమ్యూనిష్టుపార్టీ కేంద్ర కమిటీచేతగాని పద్ధెనిమిది నెలల కొకసారి సమావేశ పరచబడుతై. అసాధారణ సభలు, కాంగ్రెసులు, ఆ ప్రత్యేక రాష్ట్రీయ, ప్రాంతీయ కమిటీలయొక్క గాని, యూనియన్ రిపబ్లిక్కు కమ్యూనిష్టు పార్టీ కేంద్ర కమిటీ యొక్కగాని నిర్ణయాలవల్ల, లేకపోతే రాష్ట్రీయ, ప్రాంతీయ రిపబ్లిక్కుపార్టీ సంస్థలకు సంబంధించిన మొత్తం సభ్యులలో మూడవ వంతు సభ్యులయొక్క వత్తిడిచేతగాని సమావేశ పరచ బడుతై. రాష్ట్రీయ, ప్రాంతీయ సభలకు, యూనియన్ రిపబ్లిక్కుల కమ్యూనిష్టు పార్టీల కాంగ్రెసులకు ప్రాతినిధ్యం

వహించ వలసిన ప్రాతిపదిక, ఆ ప్రత్యేక రాష్ట్ర, ప్రాంత, యూనియన్ రిపబ్లిక్కు కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీలచేత నిర్ధారింప బడుతుంది.

రాష్ట్రీయ, ప్రాంతీయ సభలూ, యూనియన్ రిపబ్లిక్కుల కమ్యూనిస్టు పార్టీల కాంగ్రెసులూ, తమకు సంబంధించిన రాష్ట్రీయ, ప్రాంతీయ కమిటీలయొక్క యూనియన్ రిపబ్లిక్కు కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీయొక్క, కేంద్ర ఆయ-వ్యయ పరిశీలనా సంస్థయొక్క, ఇతర రాష్ట్ర, ప్రాంత, రిపబ్లిక్కు సంస్థలయొక్క నివేదికలు విని చర్య తీసుకొంటాయి. ప్రత్యేక రాష్ట్ర, ప్రాంత, రిపబ్లిక్కు పార్టీల సమస్యల్ని, వ్యాపార రంగాలకు సంబంధించిన సమస్యల్ని, చర్చిస్తాయి. రాష్ట్రీ, ప్రాంతీయ, కమిటీలను, యూనియన్ రిపబ్లిక్కు కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీని, అవసరమైతే ఆయ-వ్యయ పరిశీలనా సంస్థను ఎన్నుకుంటాయి. సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెసులకు ప్రతినిధుల్ని ఎన్నుకొంటాయి.

42. రాష్ట్రీయ, ప్రాంతీయ కమిటీలు, యూనియన్ రిపబ్లిక్కు కమ్యూనిస్టు పార్టీల కేంద్ర కమిటీలు, ముగ్గురు కార్యదర్శులతోసహా పదకొండుమంది సభ్యులకు మించని కార్యాచరణ సంఘాన్ని (ఎగ్జిక్యూటివ్) ఎన్నుకొంటాయి. ఈ కార్యాచరణ సంఘ ఎన్నిక, పార్టీ కేంద్ర కమిటీ ధృవీకరించినప్పుడే చెల్లుతుంది. కార్యదర్శులకు ఐదేండ్లకు తక్కువగాని పార్టీ అనుభవం ఉండాలి.

రాష్ట్రీ కమిటీలు, ప్రాంతీయ కమిటీలు, యూనియన్ రిపబ్లిక్కు కమ్యూనిస్టు పార్టీల కేంద్రకమిటీలు కార్యనిర్వాహక వర్గాల్ని ఎన్నుకొంటై. ఈ కార్యనిర్వాహక వర్గాలు తమకు సంబంధించిన కమిటీల ప్రస్తుత సమస్యల్ని పరిశీలించి, వాటిని నిర్వహిస్తున్నదీ లేనిదీ చూస్తుంటై. తమకు సంబంధించిన రాష్ట్రీయ, ప్రాంతీయ, యూనియన్ రిపబ్లిక్కు, కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీల బ్యూరోలమీద తాము అమలుపరచిన నిర్ణయాల నివేదికలు తెలియ చేస్తయ్.

43. రాష్ట్ర, ప్రాంతీయ కమిటీలు, యూనియన్ రిపబ్లిక్కు కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీలు, తమకు సంబంధించిన రాష్ట్రీ, ప్రాంతీయ, రిపబ్లిక్కుల్లో అనేక రకాలైన పార్టీసంస్థల్ని నిర్వహించి, వాటి కర్తవ్యాల్ని ఆదేశిస్తుంటై. పార్టీ ఆదేశాలు విశ్వాసయుతంగా ఆచరింప బడేటట్లు చేస్తయ్. విమర్శనూ, ఆత్మ విమర్శనూ అభివృద్ధి చేస్తయ్. విఘ్నాలకు వెనుకంజ వేయని స్థైర్యం కలిగేటటు కమ్యూనిస్టుల్ని విజ్ఞాన వంతులుగా చేస్తయ్. పార్టీ సభ్యులచేత, అభ్యర్థి సభ్యులచేత మార్క్సిజమ్-లెనినిజమ్ అధ్యయనం చేయిస్తయ్. శ్రామిక వర్గానికి కమ్యూనిస్టు విద్యాబోధనను నిర్వహిస్తయ్. తమ నిర్వహణాలో ఉన్న రాష్ట్రీయ, ప్రాంతీయ, రిపబ్లిక్కు పార్టీల పత్రికా, ప్రచురణ సంస్థల్లో సంపాదకుల్ని నియమిస్తయ్. రాష్ట్రీయ, ప్రాంతీయ, రిపబ్లిక్కు సోవియట్లకూ, ప్రజా సంస్థలకూ, వాటిలో ఉన్న సభ్యులద్వారా వాటి కార్యకలాపాల్ని ఆదేశిస్తవ్. ప్రత్యేక రాష్ట్రీయ, ప్రాంతీయ, రిపబ్లిక్కుల్లో

అందరికీ ఉపయోగపడే వాటి సొంత ఉత్పత్తి విధానాల్ని నిర్వహించి, యాజమాన్యం వహిస్తయ్. పార్టీ శక్తుల్ని, మూల సంపదను ఆయా సంస్థల హద్దుల్లో పంచుతై. రాష్ట్రీయ, ప్రాంతీయ, రిపబ్లిక్కుల పార్టీ నిధులకు యాజమాన్యం వహిస్తయ్. పార్టీ కేంద్ర కమిటీకి సక్రమ సమాచారాలు పంపుతై. నియమిత కాలాల్లో వాటి కార్య క్రమాలకు సంబంధించిన నివేదికలందచేస్తయ్.

44. రాష్ట్రీయ, ప్రాంతీయ కమిటీల, యూనియన్ రిపబ్లిక్కు కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీల సంపూర్ణ సమావేశాల్ని కనీసం రెండు నెలలకోసారి ఏర్పాటు చేస్తయ్.

45. స్వతంత్ర ప్రతిపత్తిగల రిపబ్లిక్కుల్లోను, జాతీయ, తదితర ప్రాంతాల్లోను ఉన్న పార్టీ సంస్థలు, ఆ ప్రాంతంయొక్క, యూనియన్ రిపబ్లిక్కు యొక్క, భాగాలుగా ఏర్పడి, తమకు సంబంధించిన ప్రత్యేక ప్రాంతీయ కమిటీ లేక యూనియన్ రిపబ్లిక్కు కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ ఆదేశానుసారం పనిచేస్తయ్. రాష్ట్రీయ, ప్రాంతీయ, రిపబ్లిక్కు సంస్థలకు అనుబంధంగాఉండి, పార్టీ సూత్రాల్లో, V వ విభాగంలోని నిబంధనావళిప్రకారం తమ ఆంతరంగిక జీవితాన్ని నడుపుకొంటై.

ఏరియా (Area) పార్టీ సంస్థలు

46. ఏరియా పార్టీ సంస్థలు ఏరియాలుగల రాష్ట్రీయ, ప్రాంతీయ, రిపబ్లిక్కుల్లో ఏర్పడుతై.

ఏరియా పార్టీ కమిటీలచేత కనీసం పద్దెనిమిది "నెలల కొక్క సారి సమావేశ పరచబడే ఏరియా పార్టీసభ, ఏరియా పార్టీ సంస్థల్లో అత్యున్నతమైన సంస్థ. ఏరియా పార్టీ కమిటీ నిర్ణయం ప్రకారంగాని, లేక ఏరియాకు సంబంధించిన మొత్తం సభ్యుల్లో మూడో వంతు సభ్యుల కోరిక మీదగాని అసాధారణ వేశాలు ఏర్పాటు చేయబడతై.

ఏరియా కమిటీల, ఏరియా పార్టీ సంస్థల ఆయ-వ్యయ పరిశీలనా సంస్థల నివేదికలు విని చర్యలు తీసుకోవడం, ఏరియా పార్టీ కమిటీని, ఆయ-వ్యయ పరిశీలనా సంస్థను, రాష్ట్రీయ, ప్రాంతీయ సభలకూ, యూనియన్ రిపబ్లిక్కు కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెసులకూ ప్రతినిధుల్ని ఎన్నుకోవడం వంటి కార్య కలాపాల్ని ఏరియా సభ చేస్తుంది.

47. ప్రతి ఏరియా కమిటీ, ఏరియా కమిటీయొక్క ముగ్గురు కార్యదర్శుల్తో సహా తొమ్మిది మందికి ఎక్కువగాని వ్యక్తుల్తో ఒక బ్యూరోను ఎన్నుకొంటుంది. కార్యదర్శులకు మూడేళ్ళకు తక్కువగాని పార్టీ అనుభవం తప్పకుండా ఉండాలి. పరిస్థితి ననుసరించి, ఏరియా కమిటీ కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ చేతగాని, ప్రాంతీయ కమిటీచేతగాని, యూనియన్ రిపబ్లిక్కు కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీచేతగాని ధృవీకరింప బడాలి.

ఏరియా కమిటీల సంపూర్ణ సమావేశాలు కనీసం ఆరువారాలు కొకసారి ఏర్పాటు చేయబడ్తై.

48. ఏరియా కమిటీ, తన ప్రత్యేక ప్రాంతంలో అనేక రకాలైన పార్టీ సంస్థల్ని నెలకొల్పి వాటి కార్యకలాపాల్ని

నిర్దేశిస్తుంది. పార్టీ ఆదేశాల్ని విశ్వాసయుతంగా ఆచరణలో పెట్టేటట్లుచూస్తుంది. విమర్శ, ఆత్మ విమర్శల్ని పెంపొందింప చేస్తుంది. కార్మిక వర్గానికి కమ్యూనిష్టు విద్యాబోధన నిర్వహిస్తుంది. తన నిర్వహణలోఉన్న ఏరియా పత్రికా, ప్రచురణ సంస్థలకు సంపాదకుల్ని నియమిస్తుంది. ఏరియా సోవియట్ ప్రజా సంస్థలకు వాటిలోఉన్న సభ్యుల ద్వారా వాటి కార్యకలాపాల్ని ఆదేశిస్తుంది. అందరికీ ఉపయోగపడే తన సొంత ఉత్పత్తి సాధనాల్ని నిర్వహించి, యాజమాన్యం వహిస్తుంది. తన హద్దుల్లో పార్టీ శక్తుల్ని, మూల సంపదను పంచుతుంది. ఏరియా పార్టీ నిధులకు యాజమాన్యం వహిస్తుంది.

పట్టణ - జిల్లా (గ్రామీణ, నగర) పార్టీ సంస్థలు

49. పట్టణ జిల్లా కమిటీలు కనీసం సంవత్సరానికోసారైనా పట్టణ, జిల్లా పార్టీ సభల్ని ఏర్పాటుచేస్తయ్. ఆయా ప్రత్యేక పట్టణ లేక జిల్లా కమిటీ నిర్ణయానుసారంగాని, లేక పట్టణ లేక జిల్లా సభ్యుల మొత్తంలో మూడో వంతు సభ్యుల ఆదేశానుసారంగాని అసాధారణ సమావేశాలు ఏర్పాటు చేయ బడుతై.

పట్టణ లేక జిల్లా సమావేశాలు, పట్టణ లేక జిల్లా కమిటీలయొక్క ఆయ-వ్యయ పరిశీలనా సంస్థయొక్క, ఇతర పట్టణ, జిల్లా సంస్థలయొక్క నివేదికలు విని వాటిపై చర్య తీసుకొంటాయి. పట్టణ లేక జిల్లా కమిటీలను, ఆయ-వ్యయ పరిశీలనా సంస్థను, రాష్ట్రీయ, ప్రాంతీయ సమావేశాలకు, యూనియన్ రిపబ్లిక్కు కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెసులకూ ప్రతినిధుల్ని ఎన్నుకొంటాయి.

50. ప్రతి పట్టణ లేక జిల్లా కమిటీ ముగ్గురు కార్యదర్శులతో సహా ఏడుగురు మొదలుకొని తొమ్మిదిమంది వరకూగల ఒక బ్యూరోను ఎన్నుకొంటుంది. పట్టణ లేక జిల్లా కమిటీలకు సంబంధించిన కార్యదర్శులకు కనీసం మూడు సంవత్సరాల పార్టీ అనుభవం వుండాలి. వాళ్ళ నియామకాన్ని, రాష్ట్ర కమిటీ, ప్రాంతీయ కమిటీ, లేక యూనియన్ రిపబ్లిక్కు పార్టీ కేంద్ర కమిటీ ధృవీకరించాలి.

51. పట్టణ కమిటీగాని జిల్లా కమిటీగాని, పారిశ్రామిక ఉత్పత్తి విషయంలోను, ప్రభుత్వ క్షేత్రాల్లోను, యంత్రాలు ట్రాక్టర్ల స్టేషన్లలోను, సమష్టి వ్యవసాయ క్షేత్రాల్లోను, సమష్టి కార్యాలయాల్లోను, ప్రాథమిక సంస్థల్ని నెలకొల్పి ధృవీకరిస్తుంది. వాటి కర్తవ్యాల్ని ఆదేశిస్తుంది. కమ్యూనిస్టుల రిజిష్టరొకటి తయారు చేస్తుంది. పార్టీ ఆదేశాలు ఆచరణలో పెట్టేట్టు చూస్తుంది. విమర్శను, ఆత్మ విమర్శను అభివృద్ధి చేస్తుంది. ఆటంకాల నెదుర్కొని పోరాడే శక్తిమంతులుగా కమ్యూనిస్టులకు విద్యాబోధన చేస్తుంది. పార్టీ సభ్యులచేత,

అభ్యర్థి సభ్యులచేత మార్క్సిజమ్, లెనినిజమ్ అధ్యయనం చేయిస్తుంది. శ్రామిక వర్గానికి కమ్యూనిస్టు విద్యాబోధన నిర్వహిస్తుంది. తన అజమాయిషీలో ఉండే పట్టణ లేక జిల్లా, పత్రికా ప్రచురణ సంస్థలకు సంపాదకుల్ని నియమిస్తుంది. వాటిలో ఉన్న సభ్యుల ద్వారా పట్టణ లేక జిల్లా సోవియట్ సంస్థలయొక్క, ప్రజా సంస్థయొక్క కార్యకలాపాల్ని నిర్దేశిస్తుంది. పట్టణ లేక జిల్లా యొక్క పార్టీ శక్తుల్ని, మూల సంపదను పంచుతుంది. పట్టణ లేక జిల్లా పార్టీ ద్రవ్యనిధికి యాజమాన్యం వహిస్తుంది. పట్టణ లేక జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీకిగాని, ప్రాంతీయ కమిటీకిగాని, యూనియన్ రిపబ్లిక్కు కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీకిగాని, పార్టీ కేంద్ర కమిటీ రూపొందించిన విధానంలో తన కార్యకలాపాల్ని గూర్చి అప్పుడప్పుడు నివేదికలు దాఖలు చేసుకొంటుంది.

52. కనీసం నెలకొకసారైనా పట్టణ లేక జిల్లా కమిటీల సంపూర్ణ సమావేశాలేర్పడుతై.

53. సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ అనుమతిపొంది, పట్టణకమిటీల ఆధ్వర్యంక్రింద, పెద్ద పట్టణాల్లో జిల్లా సంస్థలు నెలకొల్పవచ్చు.

★

VIII
ప్రాథమిక పార్టీ సంస్థలు

54. ప్రాథమికపార్టీ సంస్థలు, పార్టీకి పునాదులు.

యంత్రాగారాల్లో, మిల్లుల్లో ప్రభుత్వ వ్యవసాయక్షేత్రాల్లో, మిషను, ట్రాక్టర్ల స్టేషన్లలో, ఆర్థిక ఉత్పత్తి సాధనాల్లో, సమష్టి క్షేత్రాల్లో, సోవియట్ సైనిక, నావిక సంఘాల్లో, పల్లెల్లో, ఆఫీసుల్లో, విద్యా విషయక సంస్థల్లో ఇంకా తదితర మైన సంస్థల్లో ముగ్గురు పార్టీసభ్యులకు తక్కువ గాకుండా ఉంటే ప్రాథమికసంస్థలేర్పడుతై.

ఉత్పత్తి సాధనాలు, సమష్టి వ్యవసాయ క్షేత్రాలు, ఆఫీసులు మొదలైన వాటిలో ముగ్గురు పార్టీసభ్యులకు తక్కువ గాకుండా ఉన్నట్లయితే, జిల్లా లేక పట్టణ పార్టీ కమిటీ, లేక రాజకీయ శాఖచేత నియమింపబడ్డ పార్టీ నిర్వాహకుని ఆధిపత్యంలో అభ్యర్థిసభ్యులు, లేక పార్టీ, యువక కమ్యూనిష్టు సంస్థలు ఏర్పర్చబడుతై.

జిల్లా లేక పట్టణకమిటీలుగాని లేకసమర్థమైన రాజకీయ శాఖలుగాని ఈ ప్రాథమిక సంస్థల్ని ధృవీకరిస్తయ్.

ప్రాథమికపార్టీసంస్థల్లో సర్వసభ్యసమావేశం అత్యున్నత మైన పార్టీ సంస్థ. ఈ సమావేశం కనీసం నెలకోసారి ఏర్పాటు చేయబడుతుంది.

55. పదిమందికన్నా ఎక్కువగా పార్టీ సభ్యులు, అభ్యర్థి సభ్యులు ఉన్న, యంత్రాగారాల్లో, ఆఫీసుల్లో, సమష్టి వ్యవ సాయ క్షేత్రాల్లో, ఇంకా తదితరమైనవాటిలో, షాప్, విభాగ,

శాఖ మొదలైన పార్టీ సంస్థల్ని ఏర్పాటు చేయవచ్చు. ఈ పార్టీ సంస్థలు, మొత్తం ఫ్యాక్టరీని, ఆఫీసును, ఇంకా తదితరమైన వాటిని పూర్తిగాచూస్తూ ఉన్న సామాన్య ప్రాథమిక పార్టీ ఆధిపత్యంలో ఉంటాయి. ప్రతి ప్రత్యేకాంశాన్ని, జిల్లా లేక పట్టణ కమిటీ లేక అర్హత కలిగిన రాజకీయశాఖ అంగీకరించాలి.

పార్టీ సభ్యులు, అభ్యర్థి సభ్యులు వందకన్నా తక్కువ ఉన్నషాప్, విభాగ మొదలైన పార్టీ సంస్థల్లో, ప్రాథమిక పార్టీ సంస్థల్లో పార్టీ సభ్యుల్ని బ్రిగేడ్లగా లేక యూనిట్లగా చేయవచ్చు.

56. పార్టీ సభ్యులు, అభ్యర్థి సభ్యులు, మూడు వందలకు పైగాఉన్న పెద్ద యంత్రాగారాల్లో ఆఫీసుల్లో, ప్రతి ప్రత్యేక విషయంలోనూ పార్టీ కేంద్ర కమిటీ అంగీకారం మీద, ప్రాథమిక పార్టీ సంస్థలకుండే హక్కులిస్తూ, పార్టీ కమిటీలు ఏర్పాటు చేయవచ్చు.

57. కార్మిక సమూహాన్ని, కర్షకుల్ని, మేధావుల్ని, జనసామాన్యాన్ని పార్టీ ప్రముఖ సంస్థల్లో కలుపుతూ, ప్రాథమిక పార్టీ సంస్థ పనిచేస్తుంది.

ప్రాథమిక పార్టీ సంస్థ కర్తవ్యాలు:—

(a) పార్టీ ఆదేశాల్ని, నిర్ణయాన్ని నిర్వర్తించడం కోసం ప్రజల్లో ఆందోళనయుతమైన నిర్మాణ కార్యక్రమాల్ని సాగిస్తుంది. ప్రాథమిక పత్రికా ప్రచురణకు పూనుకొంటుంది.

(b) పార్టీలో క్రొత్త సభ్యుల్ని చేరుస్తుంది. వారికి రాజకీయ అధ్యయన విషయంలో జాగ్రత్త వహిస్తుంది.

(c) పార్టీ సభ్యులకు, అభ్యర్థి సభ్యులకు రాజకీయాధ్యయనాన్ని నిర్వహిస్తుంది. వాళ్ళకు మార్క్సిజమ్, లెనినిజమ్‌లకు సంబంధించిన అత్యావసరమైన పరిజ్ఞానం లభించేటట్లు చూస్తుంది.

(d) జిల్లా కమిటీకిగాని, పట్టణ కమిటీకిగాని, లేక రాజకీయ శాఖకుగాని, దాని ప్రత్యక్ష కార్యాచరణలో తోడ్పడుతుంది.

(e) ఉత్పత్తికి సంబంధించిన పన్నుగడను సంపూర్తి చేయడానికి, కార్మిక క్రమశిక్షణను పటిష్టంచేయడానికి, సోషలిష్టు పోటీని అభివృద్ధి చేయడానికి యంత్రాగారాల్లో, ప్రభుత్వ క్షేత్రాల్లో, సమష్టి వ్యవసాయ క్షేత్రాల్లో ఇంకా తదితరమైన వాటిలో ఉన్న ప్రజలకృషిని సమీకరిస్తుంది.

(f) యంత్రాగారంలో, ప్రభుత్వ క్షేత్రంలో, సమష్టి వ్యవసాయ క్షేత్రంలో ఉన్న అసమర్థతను, అక్రమ యాజమాన్యాన్ని నిర్మూలిస్తుంది. యంత్రాగారాల్లో, ఆఫీసుల్లో పనిచేసే శ్రామికుల యొక్క, సమష్టి రైతాంగంయొక్క జీవిత, సాంస్కృతిక ప్రమాణాల్ని అభివృద్ధిచేయడం కోసం నిరంతరం శ్రద్ధ వహిస్తుంది.

(g) విమర్శను, ఆత్మవిమర్శను అభివృద్ధిచేస్తుంది. ఆటంకాల నెదుర్కొనే శక్తిమంతులుగా కమ్యూనిష్టుల్ని విజ్ఞానవంతులుగా చేస్తుంది.

(*h*) దేశ ఆర్థిక రాజకీయ జీవితంలో ఉత్సాహపూర్వకమైన పాత్ర వహిస్తుంది.

58. ప్రభుత్వ క్షేత్రాలు, సమష్టి వ్యవసాయ క్షేత్రాలు, మిషన్, ట్రాక్టర్ల స్టేషన్లతోసహా, ఉత్పత్తి, వాణిజ్య సంస్థల్లో ప్రాథమికపార్టీ సంస్థలపాత్రను అభివృద్ధి చేయడంకోసం వాటి ఉద్యమ బాధ్యతను పెంపొందింపజేయడంకోసం, వాటి ప్రత్యేక ఉద్యమాల్లో నియాజమాన్య కార్యకలాపాలమీద అజమాయిషీ చేసే హక్కు ఈ సంస్థలకున్నది.

మంత్రివర్గ శాఖల్లోని పార్టీ సంస్థలు, ప్రభుత్వాంగ నిర్మాణంలో ఒక భాగంగా ఉన్నయ్. ఈ ప్రత్యేక కారణం వల్ల అవి సరాసరి తమ శాఖలపైన అజమాయిషీ చేయలేవు. అటువంటి పార్టీసంస్థలు, తమ శాఖల్లోని లోపాల్ని, తమసంస్థల కార్యకలాపాల్లో ఉన్న ఇతర లోపాల్ని, లేక ఎత్తుగడలకు సంబంధించిన లోపాల్ని తమ సొంత అభిప్రాయాల్తో కూడా కేంద్రకమిటీకిగాని, మంత్రివర్గశాఖా ప్రధానికిగాని పంపాలి.

ప్రాథమిక పార్టీ సంస్థల మంత్రివర్గ కార్యదర్శులు, పార్టీ కేంద్రకమిటీచేత ధృవీకరింపబడుతారు.

ఒక మంత్రివర్గ శాఖలో పనిచేసే కమ్యూనిష్టులందరూ, ఆమంత్రివర్గానికి సంబంధించిన మొత్తం పార్టీసంస్థకు చెందుతారు.

59. ప్రతి ప్రాథమికసంస్థ, దాని ప్రస్తుత వ్యవహార నిర్వహణ కోసం, పదకొండుమందికి ఎక్కువగాని వ్యక్తుల్ని ఒకబ్యూరోగా ఒక సంవత్సరకాలానికి ఎన్నుకొంటుంది.

పదిహేనుమందికి తక్కువగాకుండా పార్టీసభ్యులు తమలో ఉన్నప్పుడే ప్రాథమికపార్టీ సంస్థల బ్యూరోలు ఏర్పడుతై. పదిహేనుమందికి తక్కువగా పార్టీ సభ్యులున్న ప్రాథమిక పార్టీసంస్థల్లో బ్యూరోలు ఏర్పడవు. కాని ప్రాథమిక సంస్థకొక కార్యదర్శి ఎన్నుకోబడుతాడు.

సమష్టి నాయకత్వంలో పార్టీ సభ్యులికి త్వరలో శిక్షణ నివ్వడానికి, విజ్ఞానులుగా చేయడానికి, పదిహేను మందికి తక్కువగాకుండా వంద మందికి మించకుండా పార్టీ సభ్యులున్న షాప్ పార్టీ సంస్థను, ముగ్గురు మొదలు ఐదుమంది వ్యక్తుల వరకూగల షాప్ పార్టీ సంస్థ బ్యూరోను ఎన్నుకొనే హక్కుంది. వంద మందికిపైగా పార్టీ సభ్యులున్న షాప్ పార్టీ సంస్థ, ఐదుగురు మొదలుకొని ఏడుగురు వరకూగల బ్యూరోను ఎన్నుకోవచ్చు.

వంద మందికి మించకుండా పార్టీ సభ్యులున్న ప్రాథమిక పార్టీ సంస్థల్లో, పార్టీ కార్యనిర్వాహక వర్గంలో ఉన్న వ్యక్తులు తమ నిత్యకార్య కలాపాలుకూడా చేయవలసి ఉంటుంది.

ప్రాథమిక, షాప్ పార్టీసంస్థల కార్యదర్శులకు ఒక సంవత్సరానికి తక్కువగాని పార్టీ అనుభవం తప్పకుండా ఉండాలి.

IX
పార్టీ యువక కమ్యూనిస్టు సంస్థ

60 లెనిన్ యువక కమ్యూనిస్టు సంస్థ, సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం క్రింద తన కార్య

కలాపాల్ని సాగిస్తుంది. యువక కమ్యూనిష్టు సంస్థయొక్క కేంద్ర కమిటీ దాని ప్రముఖ సంస్థగా, సోవియట్ యూనియన్ కమ్యూనిష్టుపార్టీ కేంద్రకమిటీ ఆధ్వర్యంక్రిందఉంటుంది. యువక కమ్యూనిష్టు సంస్థయొక్క స్థానిక సంస్థల కార్యకలాపాలు ఆయా రిపబ్లిక్కు, ప్రాంతీయ, రాష్ట్ర, పట్టణ, జిల్లా పార్టీ సంస్థల ఆదేశాను సారం, వాటి అజమాయిషీలో జరుగుతుంటై.

61. యువక కమ్యూనిష్టు సంస్థ సభ్యులు, ఆ సంస్థలో ఏదైనా ప్రముఖ స్థానాల్ని ఆక్రమించు కోకపోతే, వాళ్ళు పార్టీ సభ్యులుగాగాని అభ్యర్థి సభ్యులుగాగాని చేరిన తక్షణమే, తమ యువక కమ్యూనిష్టు సంస్థ నుంచి వైదొలగాలి.

62. ప్రభుత్వ, ఆర్థిక విషయాలన్నింటిలో యువక కమ్యూనిష్టు సంస్థ పార్టీకి సహాయకారిగా ఉంటుంది. ప్రత్యేకంగా ప్రాథమిక పార్టీ సంస్థలు లేనిచోట సోషలిష్టు నిర్మాణ రంగాలన్నింటిలో పార్టీ ఆదేశ నిర్వాహకులుగా యువక కమ్యూనిష్టు సంస్థలు ఉండాలి.

63. ప్రత్యేక యంత్రాగారంలో. సమష్టి వ్యవసాయ క్షేత్రంలో, ప్రభుత్వ క్షేత్రంలో లేక ప్రభుత్వపు ఆఫీసుల్లో చేసే కార్యకలాపంలో వచ్చే ఆటంకాల్ని తొలగించడానికి ఉపయోగ పడేటట్లుగా చర్చలుచేసి తగిన పార్టీ సంస్థకు (ఆ చర్చల

ఫలితాల్ని) దాఖలు చేసుకొనే విషయంలో, వాటి కృషిని అభివృద్ధి చేయడానికి సహాయంచేసే విషయంలో, సోషలిష్టు పోటీలను నిర్వహించే విషయంలో, ప్రజోద్యమాల్ని ఏర్పాటు చేసే విషయంలో, ఇంకా తదితరమైన కృషిని సాగించే విషయంలో యువక కమ్యూనిష్టు సంస్థలకు విశేషాధికారా లున్నయ్.

X
సోవియట్ సైన్యంలో, నౌకాదళంలో, రవాణా ఉద్యోగాల్లో పార్టీ సంస్థలు.

64. సోవియట్ యూనియన్ కమ్యూనిష్టుపార్టీ కేంద్ర కమిటీకి శాఖలుగా పనిచేసే సోవియట్ సైనిక నావికా ప్రధాన రాజకీయ నిర్వాహకసంస్థలు, రవాణాఉద్యోగాల్లో *U.S. S. R.* రైల్వే మంత్రివర్గ నిర్వాహక సంస్థలు, *U.S. S. R.* వాణిజ్య, నావికామంత్రివర్గశాఖ, *U.S. S. R.* ప్రాంతీయ నీటి రవాణా శాఖకు సంబంధించిన మంత్రివర్గశాఖ, సోవియట్‌సైనిక, నావికా రంగాల్లో పార్టీ కార్యక్రమాన్ని నడిపిస్తుంటయ్.

సోవియట్ సైనిక నావికా రంగాల్లో, రవాణా సంస్థల్లో ఉన్న సంస్థలు కేంద్రకమిటీ నిర్ధారించిన ప్రత్యేక ఆదేశాల ననుసరించి పనిచేస్తాయ్.

65. సైనిక ప్రాంతంలో, నావికా సైనిక రంగాల్లో పనిచేసే రాజకీయ నిర్వాహక ప్రధానులు, రైల్వే రాజకీయ శాఖలకు సంబంధించిన ప్రధానులు, ఐదేళ్ళ పార్టీ అనుభవం గలవాళ్ళై ఉండాలి. డివిజన్లు, బ్రిగేడులకు సంబంధించిన రాజకీయశాఖల ప్రధానులు మూడు సంవత్సరాల పార్టీ అనుభవంగల సభ్యులై ఉండాలి,

66. స్థానిక పార్టీ కమిటీలలో ఎల్లప్పుడూ కలిసి పనిచేయడం ద్వారా, పార్టీకమిటీల సమావేశాల్లో, మిల్టరీ యూనిట్లలో రాజకీయ కార్యకలాపాల్ని గూర్చి సక్రమమైన నివేదికలు సమర్పించడంద్వారా, రవాణా శాఖల్లో పనిచేసే రాజకీయ శాఖలు తమ నివేదికలు సమర్పించడంద్వారా, రాజకీయ శాఖలకు సంబంధించిన ప్రధానులు, రాజకీయ శాఖలూ, స్థానిక పార్టీ కమిటీలతో సన్నిహితత్వాన్ని ఏర్పర్చుకోవాలి.

XI
పార్టీకి సంబంధించని (Non-Party) సంస్థలో పార్టీ సభ్యులు

67. అన్ని కాంగ్రెసుల్లో, మహాసభల్లో, సోవియట్ ఎన్నిక సంస్థల్లో, ట్రేడ్ యూనియన్‌లో, సహకార సంస్థల్లో, ఇతరాలైన

పెద్ద పెద్ద సంస్థల్లో, ముగ్గురు పార్టీ సభ్యులున్నట్లైతే పార్టీ సంస్థ ఏర్పర్చబడుతుంది. అన్నివిధాలా పార్టీ ప్రభావాన్ని పటిష్టం చేయడం, పార్టీకి సంబంధించని ప్రజల్లో పార్టీ సిద్ధాంతాన్ని అనుసరించేటట్లు చేయడం, పార్టీ, ప్రభుత్వ క్రమశిక్షణలను పటిష్టం చేయడం, నిరంకుశత్వాన్ని ఎదుర్కోవడం ఈసభ్యులు చేయాల్సిన పనులు. అటువంటి ప్రతి సంస్థ దాని ప్రస్తుత కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఒక కార్యదర్శిని ఎన్నుకొంటుంది.

68. పార్టీ గ్రూపులు తగిన పార్టీ సంస్థల ఆధిపత్యాన ఉంటయ్. (సోవియట్ యూనియన్ కమ్యూనిష్టు పార్టీ కేంద్ర కమిటీ, యూనియన్ రిపబ్లిక్కు కమ్యూనిష్టు పార్టీ కేంద్ర కమిటీ, ప్రాంత, రాష్ట్ర, ఏరియా, పట్టణ, లేక జిల్లా పార్టీ కమిటీలు.)

అన్ని సమస్యల్లోనూ ఈ గ్రూపులు, ప్రముఖ పార్టీ శాఖల నిర్ణయానుసారం తటపటాయించకుండా కచ్చితంగా పనిచేయాలి.

XII
పార్టీ నిధులు.

69. పార్టీ, దాని సంస్థల నిధుల్లో, పార్టీ సభ్యత్వ రుసుం, పార్టీ ఉత్పత్తి సాధనాలద్వారా వచ్చిన ఆదాయం, ఇంకా తదితరమైన రివాన్యూలద్వారా వచ్చిన ధనం ఉంటుంది.

70. పార్టీసభ్యులు, అభ్యర్థిసభ్యులు నెలకు చెల్లించాలి. సభ్యత్వ రుసుం ఈ క్రిందివిధంగా ఉంటుంది (సంపాదన శాతం)

నెల ఆదాయాలు	చెల్లించాల్సిన రుసుం
500 *రూబుల్సువరకు	½%
501 మొదలు, 1,000 రూబుల్సువరకు	1%
1001 - 1500 ,,	1½%
1501 - 2000 ,,	2%
2,000 లకు పైన	3%

71. అభ్యర్థి సభ్యులు చేర్చుకోబడేటప్పుడు, వాళ్ళ నెల ఆదాయంలో నూటికి రెండువంతులు చొప్పున ప్రవేశరుసుం చెల్లిస్తారు.

---

* 1 Ruble - 1-8-0

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA130B172
పుస్తకం పేరు	సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ సూత్రాలు
తారీఖు	30/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	43
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO
లేని పేజీలు	no
తయారు చేసినది	Sowmya
పేజీలు విడదీసినది	Haseema
స్కాన్ చేసినది	haseema
పరీక్ష చేసినది	pragathi
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good